మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 27
పేజీలు : 3

శుక్రవారం 15.08.2025


GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## ప్రాణ, ఆస్తి నష్టం
# వాటిల్లకుండా చర్యలు





- మంత్రులు పొంగులేటి, తుమ్మల
- సీఎస్‌తో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

**టి మీడియా,ఆగస్ట్ 14,హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద పరిస్థితులపై సమీక్ష జరిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా రూ. కోటి చొప్పున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అవసరమైన చోట ఈ నిధులను వెచ్చించాలని, ఇంకనూ అవసరమైతే నిధులు కేటాయిస్తామని, నిధుల సమస్య ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్‌చలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లైతే, తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లు తెగిపోయిన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సాధారణ జన జీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ భారీ వర్ష పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు.

# వెబ్‌సైట్‌లో 65 లక్షల మందిపేర్లు

- ఎలక్షన్ కమిషన్‌కు సుప్రీంకోర్టు ఆదేశం..




**టిమీడియా,ఆగష్టు 14,ఢిల్లీ బ్యూరో :**

బీహార్ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో ఎలక్షన్ కమిషన్ చేస్తున్న హడావిడి తీవ్ర వివాదానికి కారణమవుతోంది. ఎన్నికలు మరో రెండు నెలల్లో ఉన్న తరుణంలో ఈసీ ఇలా ఓటర్ జాబితాను )సవరించడం పట్ల తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఓటర్ జాబితా నుంచి ఏకంగా 65 లక్షల మందిని తొలగించినట్లు బయటకు రావడం సంచలనాలకు కారణమవుతోంది. ఈ అంశంపై పలువురు సుప్రీంకోర్టునుఆశ్రయించారు. ఈ పిటిషన్‌లను విచారించిన సుప్రీం కోర్టు ఎన్నికల సంఘానికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేసింది.బీహార్ ఓటర్ జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, వారి పేర్లను తొలగించడానికి గల కారణాలను కూడా అప్‌లోడ్ చేయాలని సూచించింది. ప్రతి ఓటరు దానిని యాక్సెస్ చేయగలిగేలా ఈ జాబితాను ప్రచారం చేయాలని సూచించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (%వా×=%)ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మందిలో 22 లక్షల మంది మరణించారని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. 22 లక్షల మంది మరణించినట్లయితే, దానిని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడించలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది.జిల్లా ఎన్నికల అధికారికి సోషల్ మీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జెరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసుబోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది.

# ఉత్తమ సేవలకు పతకాలు

### తెలంగాణకు రెండు ప్రెసిడెంట్ మెడల్స్

**టి మీడియా,ఆగస్ట్ 14,హైదరాబాద్ బ్యూరో : :**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించిన అధికారులకు పతకాలను కేంద్రం ప్రకటించింది. తెలంగాణకు ఒక గ్యాలంటరీ మెడల్, రెండు ప్రెసిడెంట్ మెడల్స్, 11 మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్ ప్రకటించారు. ఏఎస్ఐ సిద్ధయ్య, హెడ్‌కానిస్టేబుల్ నిడమానూరి హుస్సేన్‌కు ప్రెసిడెంట్ మెడల్స్ దక్కాయి.అసెంబ్లీ చీఫ్ మార్షల్ కరుణాకర్, సెక్రటేరియట్ సీఎస్‌వో దేవీదాస్‌కు సేవా పతకాలు వచ్చాయి. డీసీపీలు నల్లమల రవి, షేక్ షమీర్‌కు ఉత్తమ సేవా పతకాలు లభించాయి. ఏఆర్ ఎస్ఐలు మేక అబ్రహాం, షిండే ప్రకాశ్‌కు ఉత్తమ సేవా పతకాలు దక్కాయి. ఏఆర్ ఎస్ఐలు ముదావత్ దాశరథి, రమ్ముదలర్ సింగ్‌కు ఉత్తమ సేవా పతకాలు వచ్చాయి. ఏఆర్ ఎస్ఐలు శ్రీనివాస్, క్రిష్టకుమార్‌కు ఉత్తమ సేవా పతకాలు లభించాయి. అగ్నిమాపక దళంలో మరో నలుగురు లీడింగ్ ఫైర్‌మెన్‌లకు ఉత్తమ సేవా పతకాలు ప్రకటించారు. ఇద్దరు హెూం గార్డులకు, జైళ్ల శాఖలో డిప్యూటి జైలర్ చక్రాల రాజుకు ఉత్తమ సేవా పతకం లభించాయి. తెలంగాణాలో కానిస్టేబుల్ కత్రావత్ రాజుకు గ్యాలంటరీ మెడల్ దక్కింది.

**పతకాలు వరించింది వీరినే :**

తెలంగాణకు ఒక గ్యాలంటరీ మెడల్, రెండు ప్రెసిడెంట్ మెడల్స్,11 మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్ ఏఎస్ఐ సిద్ధయ్య, హెడ్‌కానిస్టేబుల్ నిడమానూరి హుస్సేన్‌కు ప్రెసిడెంట్ మెడల్స్,అసెంబ్లీ చీఫ్ మార్షల్ కరుణాకర్, సెక్రటేరియట్ సీఎస్‌వో దేవీదాస్‌కు సేవా పతకాలు,డీసీపీలు నల్లమల రవి, షేక్ షమీర్‌కు ఉత్తమ సేవా పతకాలు,ఏఆర్ ఎస్ఐలు మేక అబ్రహాం, షిండే ప్రకాశ్‌కు ఉత్తమ సేవా పతకాలు,ఏఆర్ ఎస్ఐలు ముదావత్ దాశరథి, రమ్ముదలర్ సింగ్‌కు ఉత్తమ సేవా పతకాలు,ఏఆర్ ఎస్ఐలు శ్రీనివాస్, క్రిష్టకుమార్‌కు ఉత్తమ సేవా పతకాలు,అగ్నిమాపక దళంలో మరో నలుగురు లీడింగ్ ఫైర్‌మెన్‌లకు ఉత్తమ సేవా పతకాలు, ఇద్దరు హెూం గార్డులకు ఉత్తమ సేవా పతకాలు, జైళ్ల శాఖలో డిప్యూటి జైలర్ చక్రాల రాజుకు ఉత్తమ సేవా పతకం,తెలంగాణాలో కానిస్టేబుల్ కత్రావత్‌రాజుకు గ్యాలంటరీ మెడల్,ఆంధ్రప్రదేశ్‌కు రెండు ప్రెసిడెంట్ మెడల్స్,ఆంధ్రప్రదేశ్‌కు 20 మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్.

## నాగార్జున సాగర్‌కు
# పోటెత్తిన వరద..

## 26 గేట్లు ఎత్తివేత



**టి మీడియా, ఆగస్టు 14,నల్లగొండ:**

ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటంతో నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తుతున్నది. దీంతో జలాశయం అన్ని గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 8 గేట్లను 10 అడుగుల మేర, 18 గేట్లను 5 అడుగుల మేర పైకి ఎత్తి 2,60,344 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. ప్రస్తుత నీటి మట్టం 588.40 అడుగులు. సాగర్ గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలకుగాను ప్రస్తుతం 307.2834 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ప్రాజెక్టులోకి 2,52,840 క్యూసెక్కుల వరద వస్తుండగా, 2,92,826 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తున్నది.ఇక శ్రీశైలం జలాశయానికి పెద్దఎత్తున వరద వస్తుండటంతో ఏడు క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర పైకెత్తి స్పిల్ వే ద్వారా 1,87,208 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 65,632 క్యూసెక్కులను వదులుతున్నారు. శ్రీశైలానికి జూరాల, సుంకేసుల నుంచి 1,174,221 క్యూసెక్కుల వరద వస్తున్నది. దీంతో ప్రాజెక్టులో 882.10 అడుగుల నీటిమట్టం, 199.2737 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

# నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు

- కోదాడలోని పలు కాలనీల్లోవరద నీరు
- నడిగూడెంలో ఇళ్లల్లోకి నీరు



**టి మీడియా,ఆగస్ట్ 14, సూర్యాపేట:**

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు రోజులుగా నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో వానలు పడుతున్నాయి. నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మిర్యాలగూడలో 63.2 మిల్లీమీటర్లు, దామరచర్లలో 77.2, వేములపల్లి లో 56.5, అడవిదేవులపల్లి లో 43.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. మిర్యాలగూడ పట్టణంలోని రంగన్న కాలనీ, విద్యానగర్ కాలనీలలోని రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం వద్ద వాగు పొంగి ప్రవహిస్తుండడంతో మిర్యాలగూడ, సూర్యాపేట వయా భీమవరం రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు ఇరువైపులా కంచ వేసి రాకపోకలను నిలిపివేశారు. అదేవిధంగా శెట్టిపాలెం వద్ద చిత్రపరకవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నడంతో పరిసర ప్రాంతాలలోని పొలాలు కొంతమేర నీటమునిగాయి. తుంగపాడు, అడవిదేవులపల్లి మార్గంలో రామన్నపేట వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తూ వరద నీరు రోడ్డు పైకి రావడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాగు ఉధృతి తగ్గిన తర్వాత గ్రామస్థులు రాకపోకలు కొనసాగిస్తున్నారు.

**కోదాడకు వరద గండం**

సూర్యాపేట జిల్లా కోదాడలో కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. షిర్డీ సాయి నగర్, తులసీ నగర్, గణేష్ నగర్, నయా నగర్ కాలనీల్లో వరద నీరు నిలిచిపోయింది. కోదాడ పెద్ద చెరువు మత్తడితో అనంతగిరి-కోదాడ ప్రధాన రహదారి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మోతె మండలం ఉర్లుగొండ వద్ద పాలేరు వాగు ఉప్పొంగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ముంపు ప్రాంతాలను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ప్రజలను అక్కడి నుంచి తరలించే ప్రయత్నాలు చేస్తున్నారు.

**నడిగూడెంలో ఇళ్లల్లోకి చేరిన వరద నీరు**

సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలోని చౌదరి చెరువు మత్తడి దూకడంతో వరద నీరు భారీగా ప్రవహిస్తుంది. ఎస్సీ, బీసీ కాలనీలోకి వరద ఒకేసారి ప్రవహించడంతో ఇళ్లల్లోకి నీళ్లు చేరాయి. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, అధికారులు సహాయ చర్యల్లో నిమగ్నమయ్యారు. ఇంట్లోకి చేరిన నీరును కాలనీవాసులు బయటకు ఎత్తి పారేస్తున్నారు. చౌదరి చెరువు మత్తడితో నడిగూడెం నుంచి వెళ్లే పలు గ్రామాలకు పూర్తిస్థాయిలో రాకపోకలు బంద్ అయ్యాయి.దేశంలోనే అతి పెద్ద బహుళార్థక ప్రాజెక్టు అయిన నాగార్జున సాగర్?కు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతున్నది. ఎగువన కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ శాంతి ఇచ్చేటట్లు కనిపించడం లేదు. దీంతో నాగార్జున సాగర్ 26 క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటి విడుదల చేస్తున్నారు అధికారులు. అందులో 8 గేట్లు పది అడుగులు, 18 గేట్లు 10 అడుగుల మీద ఎత్తి 2,60,344 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. సాగర్?కు ఎగువ నుండి ఇన్ ఫ్లో 2,52,840 క్యూసెక్కులు వస్తుండగా, 2,93,110 క్యూసెక్కుల నీటిని ఔట్ ఫ్లో గా దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590.00 అడుగులు కాగా ప్రస్తుతం 588.30 అడుగులకు చేరింది. పూర్తి స్థాయి నీటి నిల్వ 312 టీఎంసీలకు గాను ప్రస్తుతం 306.9878 టీఎంసీలుగా కొనసాగుతుంది. జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి సైతం కొనసాగుతూనే ఉంది. భారీ వర్షాలు నేపథ్యంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువకు సాగు నీటి విడుదలను ఎన్నెస్పీ అధికారులు నిలిపివేశారు.

# రూ.60కోట్ల మోసం

### .బాలీవుడ్ నటి శిల్పాశెట్టి దంపతులపై కేసు



**టి మీడియా, ఆగస్టు 14,ముంబయి:**

బాలీవుడ్ నటి శిల్పా శెట్టి, ఆమె భర్త రాజ్? కుంద్రాపై ముంబయి పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ వ్యాపారవేత్త తనను రూ. 60 కోట్లకు మోసం చేశారని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వీరిపై కేసు నమోదైంది. మొదట ఈ కేసు పోలీస్? స్టేషన్?లో ఫోర్జరీ, మోసం నేరం కింద నమోదు చేయగా, రూ. 10 కోట్లు దాటినందుకు గానూ దర్యాప్తునకు ఆర్థిక నేరాల విభాగం(ఈఓడబ్ల్యూ)కి అప్పగించారు.ముంబయి చెందిన వ్యాపారవేత్త దీపక్ కొఠారీ నటి శిల్పా శెట్టి, రాజ్? కుంద్రాపై తీవ్ర ఆరోపణలు చేశారు. 2015లో రాజేశ్? ఆర్య అనే ఏజెంట్? ద్వారా శెట్టి- కుంద్రాతో తనకు పరిచయం ఏర్పడిందని దీపక్? ఫిర్యాదులో పేర్కొన్నారు. అప్పుడు వీరు ఆన్?లైన్? షాపింగ్? ప్లాట్?ఫామ్? అయిన బెస్ట్? డీల్? టీవీకి డైరెక్టర్లుగా ఉన్నారని, అప్పటికి ఆ కంపెనీలో 87 శాతం కంటే ఎక్కువ వాటా కలిగి ఉన్నారని తెలిపారు. అయితే 2015-2023 మధ్య కాలంలో వ్యాపార విస్తరణ కోసం దీపక్? వీరికి రూ. 60.48 కోట్లు ఇచ్చానని తెలిపారు. కానీ ఆ నిధులను శెట్టి తన వ్యక్తిగతంగా ఖర్చు చేశారని వాపోయారు.

**డబ్బును సకాలంలో తిరిగి ఇస్తామన్న శెట్టి**

2015 ఏప్రిల్?లో మొదటి విడతగా రూ. 31.95 కోట్లు ఇచ్చానని తెలిపారు. 2015 జులై, 2016 మార్చి మధ్య రూ. 28.54 కోట్లు అదనంగా బదిలీ చేశానని తెలిపారు. అలా మొత్తంగా రూ. 60.48 కోట్లుకు పైగా బదిలీ చేశానని పేర్కొన్నారు. ఓ సమావేశం నిర్వహించి డబ్బును సకాలంలో తిరిగి ఇస్తామని శెట్టి హామీ ఇవ్వడంతో ఒప్పందం కుదిరినట్లు దీపక్? తెలిపారు. కానీ నెల తర్వాత సెప్టెంబర్?లో శెట్టి కంపెనీ డైరెక్టర్? పదవికి రాజీనామా చేశారన్నారు. ఆ తర్వాత ఆ కంపెనీపై రూ. 1.28 కోట్ల దివాలా కేసు బయటపడిందన్నారు. ఈ విషయాన్ని బయటకి చెప్పలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# మరో బాహుబలి మోటార్ ఆన్

- **రాజరాజేశ్వర జలాశయానికి కాళేశ్వర జలాలు**

**టి మీడియా, ఆగస్టు 14,ధర్మారం:**
కాళేశ్వరం ప్రాజెక్టులో బాహుబలి మోటర్లు జలగర్జన చేస్తున్నాయి. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీళ్ల ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారంలోని నంది పంప్ హౌస్‌లో బుధవారం 2, 4, 5 నంబర్ల మోటార్లను నడిపించిన అధికారులు.. తాజాగా మరో పంప్‌ను ఆన్ చేశారు. కడెం ప్రాజెక్టులో గేట్లు ఎత్తడం గోదావరిలో నీటి ప్రవాహం పెరగడంతో నంది పంప్ హౌస్‌లో గురువారం ఉదయం 7.30 గంటలకు 6వ నంబర్ మోటర్‌ను ఆన్ చేశారు. దీంతో శ్రీ రాజరాజేశ్వర జలాశయంవైపు కాళేశ్వర జలాలు పరుగులు పెడుతున్నాయి.కాళేశ్వరం అనుబంధ లింక్-2 ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి బుధవారం నుంచి నీటి ఎత్తిపోతలు ప్రారంభమైన విషయం తెలిసిందే. నంది, గాయత్రి పంపుహౌస్‌ల్లో మూడు మోటర్ల చొప్పున ఆన్ చేశారు. మొత్తంగా 9,450 క్యూసెక్కుల జలాలను మిడ్‌మానేరుకు తరలించారు. తాజాగా నంది పంప్ హౌస్‌లో 6వ నంబర్ మోటర్ ద్వారా కూడా ఎత్తిపోతల ప్రారంభించారు. ఒక్కో మోటర్ ద్వారా 3,150 క్యూసెక్కుల చొప్పున 4 మోటార్ల ద్వారా 12,600 క్యూసెక్కుల చొప్పున నీరు పంపింగ్ అవుతోంది. కాగా నంది రిజర్వాయర్ ప్రధాన గేట్ల ద్వారా అదే పరిమాణంలో గ్రావిటీ



కాల్వ ద్వారా వెళ్లి రెండు అండర్ టన్నెల్‌ల ద్వారా కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ గాయత్రి పంప్ హౌస్‌కు నీరు సరఫరా అవుతాయి. అక్కడి పంప్ హౌస్‌లో 4 మోటార్లను ఆన్ చేసి అదే పరిమాణంలో శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి నీటి సరఫరా అవుతున్నట్లు నీటిపారుదల శాఖ డీఈఈ గోనిగంటి నర్సింగరావు 'నమస్తే తెలంగాణ'కు తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టులో మొత్తంగా ఏడు లింకులు ఉన్న విషయం తెలిసిందే. అందులో మేడిగడ్డ ఘటనను, ఎన్డీఎస్‌ఏ నివేదికను సాకుగా చూపుతూ లింక్-1లోని లక్ష్మి, సరస్వతి, పార్వతి బరాజ్‌లు, పంప్‌హౌస్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం పడావు పెట్టింది. ప్రాణహిత జలాలను మళ్లించే అవకాశం ఉన్నా రాజకీయాల కోసం కాళేశ్వరం కూలిందంటూ అసత్య ప్రచారం చేస్తున్నది. మరోవైపు, కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన లింక్-2లోని పంపులను ఆన్ చేసి గోదావరి జలాల తరలింపును చేపట్టింది. ఎల్లంపల్లి నుంచి శ్రీరాజరాజేశ్వర జలాశయానికి జలాలను తరలించే నీటిసరఫరా వ్యవస్థ మొత్తాన్ని లింక్-2గా పిలుస్తారు.కాళేశ్వరం ప్రాజెక్టు 6వ ప్యాకేజీలో భాగంగా ఎల్లంపల్లి నుంచి జలాలను తొలుత 1.1 కిలోమీటర్ గ్రావిటీ కాలువ తవ్వడంతోపాటు 9.590 కిలోమీటర్ల పొడవుతో రెండు సొరంగమార్గాలను నందిమేడారం వరకు తవ్వించారు. ఎల్లంపల్లి నుంచి విడుదలచేసిన జలాలు.. వీటి ద్వారా వచ్చి నందిమేడారం సర్జ్‌పూల్‌కు చేరుకుంటాయి. ఇక్కడ నంది పంప్‌హౌస్‌లోని మోటర్ల ద్వారా జలాలను ఎత్తి నందిమేడారం రిజర్వాయర్‌లోకి ఎత్తిపోస్తారు. ఇక్కడినుంచి జలాలను సొరంగాల ద్వారా గాయత్రి పంప్‌హౌస్‌కు తరలిస్తారు. ఇక్కడినుంచి 139 మెగావాట్ల సామర్థ్యం కలిగిన బాహుబలి మోటర్లతో నీటిని ఎత్తి వరద కాలువ ద్వారా మిడ్‌మానేరుకు తరలిస్తారు. మొత్తంగా దీనిని లింక్-2గా పిలుస్తారు.




## వర్ష బీభత్సం.. నీట మునిగిన కాలనీలు, పంటలు

**టిమీడియా,ఆగష్టు 14, మరికల్:**
గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు మరికల్మండలంలో వరి, పత్తి, ఆముదం పంటలు నీట మునిగాయి. మరికల్ మండల కేంద్రంలో అంతర్రాష్ట్ర ప్రధాన రహదారిపై భారీగా వర్షం నీరు చేరి పలు కాలనీలో జలమయమయ్యాయి. రాయచూర్ ప్రధాన రహదారి ఇరువైపులా కాలనీలలోని ఇళ్ళలకు నీరు చేరింది. పెట్రోల్ బంక్ నీట మునిగింది. ప్రతి ఏడాది భారీ వర్షాలకు అంతర్ రాష్ట్ర రహదారిపై నీరు చేరి కాలనీలు నీట మునుగుతున్న సమయంలో మాత్రమే జిల్లా అధికారులు ఈ ప్రాంతాన్ని పర్యటించి తాత్కాలిక పరిష్కారంతోనే చేతులు దులుపుతున్నారని విమర్శలు ఉన్నాయి.చెరువుల ఆక్రమణకు గురికావడంతోనే వర్షపు నీరు రోడ్లపై చేరి కాలనీలో జలమయమవుతున్నాయి. ఇబ్రహీంపట్నం, పెద్ద చింతకుంట, బుడ్డగాని తండాలకు వెళ్లే రహదారులు రైల్వే అండర్ బ్రిడ్జ్ కింద భారీగా నీరు చేరడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పసుపుల ప్రాథమిక పాఠశాలలో నడుములోతు నీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పాఠశాల విద్యార్థులను గ్రామపంచాయతీలో కూర్చోబెట్టి పాఠశాల నడిచే విధంగా చూస్తున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బాలికపై హత్యాచారం..

- **నిందితుడికి ఉరిశిక్ష**




**టిమీడియా,ఆగష్టు 14,నల్లగొండ:**
మైనర్ బాలికపై హత్యాచారం కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. నిందితుడికి ఉరిశిక్ష విధించడంతోపాటు రూ.లక్ష జరిమానా విధించింది. 2013లో నల్లగొండకు చెందిన 12 ఏండ్ల బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటాన్ని గమనించిన మోహమ్మీ ముకర్రం.. ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను హత్య చేసి మృతదేహాన్ని కాలువలో పడేశాడు.ఈ ఘటనపై పోక్సో చట్టం, హత్యా నేరం కింద కేసు నమోదు చేసిన వన్‌టౌన్ పోలీసులు.. నిందితుడు ముకర్రంను అరెస్టు చేశారు. గత పదేండ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పోక్సో కోర్టు ఇన్‌చార్జి న్యాయమూర్తి రోజా రమణి నిందితుడికి ఉరిశిఖ విధిస్తూ గురువారం తుదితీర్పు వెలువరించారు. ఉరితోపాటు రూ.1.10 లక్షల జరిమానా విధించారు.

## అప్పన్న భక్తులకు వరం..నిత్యాన్న ప్రసాదం

- **దాతల సహకారంతో 36 ఏళ్లుగా సాగుతున్న వైనం**
- **ప్రతిరోజూ సుమారు 3 వేల మందికి భోజనం**

**టిమీడియా,ఆగష్టు 14,సింహాచలం :**
అన్ని దానాల్లోకి అన్నదానం మేలు అన్న ఆర్యోక్తిని సింహాచలంలోని వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఉద్యోగులు 36 ఏళ్ల కిందట నిజం చేశారు. రూ.50 వేలను విరాళంగా సమర్పించి పెద్దమనసుతో నిత్యాన్న ప్రసాద పథకానికి అంకురార్పణ చేశారు. ఈ క్రమంలో 1989 ఆగస్టు 24న అప్పటి దేవస్థానం ఈవో నరసింహమూర్తి ఆధ్వర్యంలో ప్రారంభమైన పథకం నేటికీ అప్రతిహతంగా సాగుతూ భక్తుల మన్ననలు అందుకుంటోంది.

**ABN ఛానల్ ఫాలో అవ్వండి**

అప్పన్న దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల ఆకలి తీర్చాలనే సదుద్దేశంతో దేవస్థానం ఉద్యోగులు మంచి మనసుతో ప్రారంభించిన అన్నప్రసాద పథకానికి అనేకమంది దాతలు నిరంతర సహాయ సహకారాలు అందిస్తున్నారు. దాంతో 2014లోని హుద్ హుద్, 2021లోని కరోనా వంటి ప్రకృతి విపత్తుల వేళ దేవస్థానం అధికారులు నిత్యాన్న



ప్రసాద పథకం కింద ఉడతా భక్తిగా వేలాది మందికి పులిహొర, కదంబం, దద్దోజనం, పులిహొర వంటి ప్రసాదాలను ప్యాకెట్లుగా చేసి బాధితులకు అందజేశారు.

## దర్శన్ బెయిల్ రద్దు



**టిమీడియా,ఆగష్టు 14,ఢిల్లీ బ్యూరో :**
రేణుకస్వామి హత్య కేసులో కన్నడ నటుడు దర్శన్?కు కర్ణాటక హైకోర్టు? మంజూరు చేసిన బెయిల్?ను సుప్రీం ?కోర్టు? గురువారం రద్దుచేసింది. దానితో పాటే అతడికి జైలులో ఎలాంటి ప్రత్యేక సౌకర్యాలు కల్పించకూడదని ఆదేశించింది. హైకోర్టు? ఇచ్చిన ఆదేశాలను తప్పుబట్టింది.

**బెయిల్‌పై సుప్రీంకోర్టు అసంతృప్తి**

రేణుకాస్వామి హత్య కేసులో కర్ణాటక హైకోర్టు ఇచ్చిన బెయిల్‌పై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. దర్శన్‌కు బెయిల్ ఇవ్వడానికి ఎలాంటి చట్టపరమైన కారణాలు లేవని జస్టిస్ మహాదేవన్ స్పష్టం చేశారు. బెయిల్ మంజూరు సాక్షులపై ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరించారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని, కస్టడీలో దర్శన్‌కు ప్రత్యేక ట్రీట్‌మెంట్ అవసరం లేదని జైలు అధికారులకు సూచించారు.నిందితులకు జైళ్లలో ఫైవ్‌స్టార్ సదుపాయాలు ఇస్తున్నట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత జైలు సూపరింటెండెంట్‌పై చర్యలు తీసుకుంటామని హెచ్చరిక జారీ చేశారు. దర్శన్‌ను తక్షణమే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. తమిళనాడులో ఉన్న దర్శన్‌ను త్వరలోనే అరెస్ట్ చేయనున్నారు. బెంగళూరు పోలీసులు సుప్రీంకోర్టు ఆదేశాలను ట్రయల్ కోర్టుకు సమర్పించి, వారెంట్ తీసుకున్న తర్వాత అదుపులోకి తీసుకుంటారని సమాచారం.జులై 24న జరిగిన విచారణలో సుప్రీంకోర్టు బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. ఇంత సీరియస్ కేసులో బెయిల్ మంజూరు చేసే ముందు హైకోర్టు నిజంగా చట్టపరమైన విశ్లేషణ చేసిందా లేదా అన్నది పరిశీలిస్తున్నట్లు స్పష్టం చేసింది. "హైకోర్టు చేసిన తప్పును మేము పునరావృతం చేయం" అని బెంచ్ వ్యాఖ్యానించింది. "ఇది హత్య కుట్ర కేసు కావడంతో మేం కొంచెం సీరియస్‌గా ఉన్నాం" అని కూడా స్పష్టం చేసింది.

## ఇందిరమ్మ ఇంటికి పూజ

**టీ మీడియా, ఆగస్టు 14, పెబ్బేరు :**
అయ్యవారిపల్లి గ్రామం పెబ్బేరు మండలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదింటి కల సహకారం చేసే దిశగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారి ఆదేశాలతో నేడు పెబ్బేరు మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటికి ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం లో వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు యాదవ్, రామన్ గౌడ్, బాలకృష్ణ నాయుడు, బాలరాజు శెట్టి కార్యకర్తలు, తదితరులు, అందరూ పాల్గొన్నారు గౌరవ ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు



## అంబులెన్సులోనే ప్రసవం

**టిమీడియా,ఆగష్టు 14,వేములవాడ:**
చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన టి. శిరీష(22)కు ఆకస్మికంగా ప్రసవ వేదనలు మొదలయ్యాయి..వెంటనే 108 అంబులెన్స్ సమాచారం అందించగా స్పందించిన సిబ్బంది ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే అంబులెన్స్‌లో ఆడబిడ్డకు జన్మనిచ్చింది..ఎమర్జెన్సీ మెడికల్ సిబ్బంది మాలావత్ గణేష్, పైలట్ పంథంగి మహేష్ తక్షణమే వైద్య సేవలు అందించి తల్లి, శిశువును క్షేమంగా ఉంచారు..ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్య సిబ్బంది తెలిపారు.



## సరళ సాగర్ ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, అక్టోబర్ 14 ,మదనాపురం:**
దేవరకద్ర నియోజకవర్గం సరళ సాగర్ ప్రాజెక్టును సందర్శించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మదనపురం మండల కేంద్రం శంకరంపేట గ్రామ పరిధిలోని సరళ సాగర్ ప్రాజెక్టు గేట్లు ఆటోమేటిక్ సైఫాన్ సిస్టం ఓపెన్ అవడంతో నేడు సరళ సాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించి, రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందువల్ల అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన దేవరకద్ర ఎమ్మెల్యే. అనంతరం పోలీస్ అధికారులతో మాట్లాడుతూ సైఫాన్ సిస్టం ఓపెన్ అవడం వల్ల పర్యాటకులు వస్తున్న సందర్భంగా సెల్ఫీలు దిగుతూ ప్రమాదాల భారిన పడే అవకాశం ఉండడం వల్ల బందోబస్తు నిర్వహించాలని కోరారు.తదనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి నియోజకవర్గంలో ప్రధాన జలాశయాలైన కోయిల్ సాగర్, సరళాసాగర్ నిండడం, నియోజకవర్గంలో ఎక్కడికక్కడ చెరువులు, కుంటలు అలుగు పరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, కాంగ్రెస్ ప్రజా పాలనపై భగవంతుడి ఆశీర్వాదం ఉండడం వల్ల సకాలంలో వర్షాలు కురవడం, ప్రాజెక్టులు నిండడంతో సంతోషంగా ఉందని తెలియజేశారు.



## విద్యుత్ షాక్‌తో పంచాయతీ కార్మికుడు మృతి

**టిమీడియా,ఆగష్టు 14,సిద్దిపేట :**
విద్యుత్ షాక్‌తో గ్రామపంచాయతీ కార్మికుడి మృతిచెందిన ఘటన సిద్దిపేటలో చోటు చేసుకుంది. చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఏర్పాట్ల పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్రామపంచాయతీ కార్మికుడు ఎండీ మోహిన్ పాషా (32) మృతి చెందాడు.జాతీయ జెండా ఆవిష్కరణ కోసం విధి నిర్వహణలో భాగంగా జెండా పైపును శుభ్రం చేస్తుండగా పైపు ప్రమాద వశాత్తూ విద్యుత్ వైర్లకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై మోహిన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు.



## ఘర్ ఘర్ తిరంగా ర్యాలీ

**టీ మీడియా ,ఆగస్టు 14 ,ఆత్మకూరు :**
మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు మండలం ,పిన్నంచర్ల గ్రామంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాల్లో భాగంగాబీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ ఆధ్వర్యంలోహర్‌ఘర్‌తిరంగ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి పాల్గొని ఇందులో భాగంగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా భారతీయల్లో జాతీయతను పెంపొందించడం, ఆపరేషన్ సింధూర్ విజయోత్సవాన్ని హృదయపూర్వకంగా స్వాగతించడం, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించడము అలాగే భారత్ ని అభివృద్ధి దిశలో నడపడానికి స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే దిశగా స్వదేశీ జాగరణ వంటి కార్యక్రమాలను ప్రోత్సహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అశోక్ , బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆంజనేయులు , మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ , సీనియర్ నాయకులు రాజు , బూత్ అధ్యక్షులు నీల రెడ్డి , బూత్ అధ్యక్షులు శివ, మాజీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు నరసింహ, బీజేవైఎం నాయకులు అశోక్ ,సీనియర్ నాయకులు రమేష్ బీజేవైఎం నాయకులు రవి , శివ , హరీశ్, మహేష్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**టీ మీడియా ,ఆగస్టు 14 ,ఆత్మకూర్:**
వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు కృష్ణుని వేషధారణ మరియు గోపికలు వేషధారణం వేయించి గోపిక కృష్ణ వేషధారణలతో విద్యార్థులు అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మన సంస్కృతి సాంప్రదాయాల్లో భాగంగా ఉన్న శ్రీ కృష్ణాష్టమి పండుగ ప్రత్యేకత గురించి విద్యార్థులు ఉపన్యాసాల ద్వారా తెలియజేశారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు నృత్య ప్రదర్శన చేసి అందర్నీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు కోలాటం ఆడుతూ పాటలతో ఆనందంగా నృత్య ప్రదర్శన చేశారు. చివరిగా కార్యక్రమాన్ని బాలకృష్ణ వేషధారణలో ఉన్న విద్యార్థులు పది అడుగుల ఎత్తులో ఉన్న ఉట్టిని కొట్టే కార్యక్రమం అందర్నీ ఆకర్షించింది. శ్రీకృష్ణుని జన్మదినం సందర్భంగా జరుపుకొనే రేపటి పండుగను ముందుగానే పాఠశాలలో విద్యార్థులకు పండుగ విశిష్టత తెలియజేయాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి లతా, గంగాధర్ వి. పి.అభిలాష ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన పండుగల విశిష్టత గురించి విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో విద్యార్థులకు కృష్ణుని,గోపికల వేషధారణలు వేయించి వారితో ఉట్టిని కొట్టించే సాంప్రదాయం చాలా బాగుందని, శ్రీ మహావిష్ణువు ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణుడి జన్మదినం.కృష్ణ జన్మాష్టమిని కృష్ణాష్టమి అని లేదా జన్మాష్టమి లేదా గోకులాష్టమి లేదా అష్టమి రోహిణి అని కూడా పిలుస్తారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేస్తూ అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శు భాకాంక్షలు తెలియజేశారు.



## మునిగిన వరి పంట

**ఆదుకోవాలని రైతులు వినతి**

**టీ మీడియా ,ఆగస్టు 14 ,ఆత్మకూరు:**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల మరియు అమరచింత శివారు లో గల సర్వే నెంబరు 454, ఖానాపూర్ శివారు సర్వే నెంబరు 13 లో ఇటీవల కొన్ని రోజుల క్రితం నాట్లు వేశారు. దాదాపు 50 ఎకరాలు వర్షపు నీటికీ వరి పంట మొత్తం మునగడంతో పంట మొత్తం పాడైపోయింది అందుకు రైతులకు తీవ్ర నష్టం జరిగింది అని వాపోతున్నారు. పరిస్థితిని వనపర్తి జిల్లా కలెక్టర్, తెలంగాణ ప్రభుత్వ స్థానిక ఎంఎల్ఏ మంత్రి డా: వాకిటి శ్రీహరి మండల అధికారులు, అగ్రికల్చర్ ఆఫీసర్ లు ఈ యొక్క పరిస్థితిని పరిశీలించి రైతులను ఆదుకోవలని రైతులు కోరుతున్నారు.






## ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి..

- **పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**టీ మీడియా,ఆగష్టు 14,రామగుండం ప్రతినిధి :**
పోలీసుల గౌరవ మర్యాదలు పెంపొందించే విధంగా క్రమశిక్షణ తో నిజాయితీగా పోలీస్ అధికారులు పనిచేయాలని,పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు బాధితుల పిర్యాదు లపై తక్షణమే స్పందించాలని పోలీస్ అధికారులు రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ గురువారం గోదావరిఖని వన్ టౌబ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు.తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు,కోర్టు కేసులు,ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు వివరాలు,వారు పై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితులు,వారి కదలికల గురించి,అనుమానితులు,కేడీ, డిసిల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిస్సింగ్, ఇతర నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతిఒక్కరు క్రమశిక్షణతో, నిజాయితీ, నిబద్ధతతో విధులునిర్వహించాలి. ప్రజలసమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులకు స్పందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అనిసీపీతెలిపారు.గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది యొక్క పనితీరుని సిపి అభినందించారు..ఈ తనిఖీల్లో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్సైలు భూమేష్,రమేష్ లు పాల్గొన్నారు.



## ఎడతెరపి లేకుండా కురుస్తున్న వాన

- **కాలువలో పడిపోయిన మహిళ**

**టి మీడియా, ఆగస్టు 14,మహబూబ్‌నగర్:**
జిల్లా వ్యాప్తంగా వాన దంచికొడుతున్నది. బుధవారం రాత్రి నుంచి ఎడతెరపిలేకుండా వర్షంకురుస్తున్నది. దీంతోవాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలుచోట్లలో తట్టుప్రాంతా జలమయమయ్యాయి. పంటలు నీట మునిగాయి. భారీ వానకు దివిటిపల్లి వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఐటీ పార్కుకు వెళ్లే రోడ్డు కోతకు గురైంది. దీంతో ఓ కంపెనీకి చెందిన బస్సు అదుపుతప్పి కోతకు గురైన గుంతలో పడిపోయింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికి హాని జరుగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.ఇక జడ్చర్లలో నల్లకుంట చెరువు అలుగుపోస్తున్నది. జాతీయరహదారిపై ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. నారాయణపేట జిల్లా కోస్గి పరిధిలో బ్రిడ్జిపై నుంచి వాగు ప్రవహిస్తున్నది. వాగు ఉధృతికి కోస్గి-దౌల్తాబాద్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మక్తల్ మండలంలో కర్ని చెరువు అలుగుపారుతున్నది. దీంతో అధికారులు రాకపోకలు నిలిపివేశారు.

**కాలువలో పడిపోయిన మహిళ**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాత బస్ స్టాండ్ సమీపంలో పెద్ద కాలువలో పడిపోయిన ఎల్లమ్మ(50)ను వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ అప్పయ్య, ఫైర్ శాఖ అధికారులు సురక్షితంగా బయటకు తీశారు. ఈ ఘటనలో ఆమెకు ఎలాంటి గాయాలు కాలేదు. అనంతరం చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సీఐ అప్పయ్య, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ జానకి అభినందించారు.

# జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ విజయం

## వైఎస్సార్సీపీకి ఘోర పరాభవం



**టిమీడియా,ఆగష్టు 14.పులివెందుల :** నాలుగు దశాబ్దాలుగా పులివెందులపై వైఎస్ కుటుంబం బిగించిన పట్టు సడలింది. అక్కడ తెలుగుదేశం పార్టీ జెండా పాతింది. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి ఘన విజయం సాధించారు. ఆమె వైఎస్సార్సీపీ అభ్యర్థి హేమంత్‌రెడ్డిపై 6035 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. లతారెడ్డికి 6,716 ఓట్లు రాగా హేమంత్?రెడ్డి 683 ఓట్లు పోలయ్యాయి. దీంతో వైఎస్సార్సీపీకి డిపాజిట్ కూడా దక్కలేదు.పులివెందులలో స్వతంత్ర అభ్యర్థులు, కాంగ్రెస్‌కు 100 లోపు ఓట్లు లభించాయి. ఈ స్థానానికి 11 మంది పోటీపడగా 74 శాతం ఓటింగ్ నమోదైంది. మరోవైపు ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ ముందంజలో ఉంది. తొలి రౌండ్‌లో టీడీపీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి 6269 ఓట్లు రాగా వైఎస్సార్సీపీ అభ్యర్థికి 3175 ఓట్లు వచ్చాయి. మొత్తం 20,681 ఓట్లు పోలయ్యాయి.

కంచుకోటగా భావించే పులివెందులలోనే జగన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. వైఎస్ హయాం నుంచి దాదాపు 4 దశాబ్దాల తర్వాత ఇక్కడ టీడీపీ అద్భుత విజయం సాధించింది. పులివెందులలో తొలిసారి ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన పోలింగ్‌లో ఓటర్లు స్వచ్ఛందంగా ఓటేశారు. మొదటిసారి రక్తపాతం లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగడంతో స్థానికులు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఇదే సమయంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ పథకాలు ఓటర్లను ప్రభావితం చేశాయి.

దాదాపు 40 ఏళ్ల పాటు పులివెందుల ప్రాంతంపై వైఎస్ కుటుంబం ఏకఛత్రాధిపత్యంగా పాలించింది. ఇతరులు పోటీ చేయాలంటేనే భయపడేలా చేసింది. ఈ క్రమంలో పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలు ప్రారంభం నుంచి కూటమి ప్రభుత్వం ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా చర్యలు చేపట్టింది. స్వేచ్ఛయుత పరిస్థితుల మధ్య 11 మంది నామినేషన్లు వేశారు. కానీ ప్రధానంగా పోటీ మాత్రం టీడీపీ, వైఎస్సార్సీపీ మధ్యే నడిచింది.


పోలింగ్ సమీపిస్తున్న కొద్దీ వైఎస్సార్సీపీకి క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలిసొచ్చాయి. పోలింగ్ రోజూ ఘర్షలకు ఆ పార్టీ నేతలు శతవిధాల ప్రయత్నించారు. కానీ భారీ బందోబస్తు మధ్య జరిగిన ఎన్నికల్లో ప్రజలు తరలివచ్చి తమ తీర్పు చెప్పారు. టీడీపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించారు. మరోవైపు అంతకుముందు ఓట్ల స్లిప్?లు కట్టలు కట్టేటప్పుడు ఓ స్లిప్ బయటపడింది. 30 ఏళ్ల తర్వాత ఓటు వేసినందుకు సంతోషంగా ఉందని ఓ ఓటర్ స్లిప్ రాసి బ్యాలెట్ బాక్సులో వేశాడు.

**సంబరాలు చేసుకున్న శ్రేణులు**

పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో విజయంతో కడప హరిత హెూటల్ వద్ద కూటమి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ వేడుకల్లో టీడీపీ నేతలు సవిత, మండిపల్లి రాంప్రసాద్?రెడ్డి, బీటెక్ రవితో పాటు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచిందని మంత్రి సవిత పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ఒకరోజు ముందు అక్కడి ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ పులివెందుల కోటను బద్దలు కొడతామని ఆమె స్పష్టం చేశారు. జడ్పీటీసీ గెలిచిన లతారెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ విజయానికి కష్టపడిన పార్టీ కార్యకర్తలకు సవిత కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజాస్వామ్యబద్ధంగా జరిగితే టీడీపీకి ఓట్లు వేస్తారనేందుకు ఈ ఎన్నికలు నిదర్శనమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్?రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ చేతుల్లో ఉన్న సిట్టింగ్ స్థానాలను గెలుచుకున్నామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై నమ్మకంతో ప్రజలు విజయం కట్టబెట్టారని తెలిపారు. గతంలో పులివెందులలో ధైర్యంగా ఓట్లు వేసే పరిస్థితులు లేవని టీడీపీ నేత బీటెక్ రవి వివరించారు. ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకునే ఏర్పాట్లు చేస్తామని ఓటర్లకు భరోసా ఇచ్చామన్నారు.జగన్‌కు బుద్ధి చెప్పాలనే ప్రజల ఆలోచన : అప్పట్లో పోలింగ్ కేంద్రాలకు రానీయకుండా చేశారని కానీ ఇవాళ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓట్లు వేశారని బీటెక్ రవి అన్నారు. జగన్‌కు బుద్ధి చెప్పాలనే ప్రజల ఆలోచనతో పాటు ప్రభుత్వ పథకాలే టీడీపీ విజయానికి దోహదం చేసిందన్నారు. మరోవైపు పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక విజయంతో అనంతపురంలో సంబరాలు చేసుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు నివాళులర్పించారు.గతంలో పులివెందుల ఎన్నికలు అప్రజాస్వామ్యంగా జరిగాయి. ప్రస్తుతం ప్రజాస్వామ్యబద్ధంగా ఇప్పుడు ఎన్నికలు జరిగాయి. పులివెందుల ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చింది. అక్కడి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నారు. ప్రజలు తమ ఓటుహక్కును ధైర్యంగా వినియోగించుకున్నారు. గతంలో నామినేషన్ వేయడానికి నాయకులు భయపడే పరిస్థితి. ఈసారి నేతలు స్వేచ్ఛగా నామినేషన్లు వేశారని' బాలకృష్ణ వ్యాఖ్యానించారు.

## ఆత్మకూరు, కొత్తకోట రహదారికి వీడని గ్రహణం

**టీ మీడియా, ఆగస్టు 14, ఆత్మకూరు :**



వనపర్తి జిల్లా మదనాపురం ఊక చెట్టు వాగుపై నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు పూర్తికాని వైనం. ఈసారి కూడా ఐదు పది మంది నీళ్లలో కొట్టుకపోతే గాని ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు .ఇంకెన్నాళ్లు ఈ ప్రాంత ప్రజల బాధలు చూస్తూ ఉండాలని ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతం,స్వరాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచిపోయిన అభివృద్ధికి నోచుకోవడం లేదు. గత ప్రభుత్వం పిల్లర్లు నడుచుటకు రోడ్డు సగం వేసి విడిచిపెట్టింది. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి ఓడిపోయి రెండు సంవత్సరాలు అవుతున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వనికి ఆ బ్రిడ్జి పూర్తి చేయడానికి ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుందని ప్రజలు విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్తకోట %ဝ% ఆత్మకూరు కు రోజుకు కొన్ని వందల వాహనాలు వస్తూ పోతూ ఉంటాయి. ఈ ప్రభుత్వమైనా ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చెయ్యాలని కోరుతున్న ఈ ప్రాంత ప్రజలు దేవరకద్ర నియోజకవర్గ%శీ ဝ% మక్తల్ నియోజకవర్గం ప్రజల రాకపోకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు.

## రైతులకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా ,అక్టోబర్ 14, మక్తల్:**




మక్తల్ కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకం బలవంత భూసేకరణ ఆపాలని కోరుతూ నేడు కాచువార్ గ్రామం దగ్గర రైతుల ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాదయాత్రలో పాల్గొన్నారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ భూముల బేసిక్ నిర్ణయించడానికి కమిషన్ ఏర్పాటు చేయాలని కమిషన్ నిర్వహించిన బేసిక్ ధరకు 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలని భూసేకరణకు ముందే రికార్డులను సరిచేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, రైతులు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## యూరియా ఇవ్వకపోతే ఆందోళన

**టీ మీడియా ,అక్టోబర్ 14, అమరచింత:** వనపర్తి జిల్లా అమరచింత మండలంలో రైతులకు సకాలంలో యూరియా అందించకపోవడం పంటల పెరుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, వెంటనే సరఫరా సజావుగా జరగేలా చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల అధ్యక్షురాలు మంగ లావణ్య అంజి నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన ఆయన ప్రతి ఎకరాకు రెండు బస్తాల యూరియా తప్పనిసరిగా ఇవ్వాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా సరఫరాలో విఫలమైందని విమర్శిస్తూ లారీలు వస్తున్నాయని చెబుతున్నా, అగ్రో సెంటర్లలో మాత్రం యూరియా లేదు. రైతులు గంటల తరబడి క్యూలలో నిలబడుతున్నారు. వస్తున్న లోడ్లు ఎక్కడికి పోతున్నాయో ప్రభుత్వం చెప్పాలి అన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చలేదని ఆరోపిస్తూ రైతులకు 12,000 రూపాయలు, మహిళలకు 2,500, ఒక తులం బంగారం, రుణమాఫీ, బోనస్ ఏ ఒక్క హామీ సక్రమంగా అమలవడం లేదు. అమరచింత అభివృద్ధి చేస్తానని చెప్పిన మంత్రివర్యులు ఎన్ని నిధులు తెచ్చారో, ఎక్కడ పనులు చేశారు అన్నది ప్రజలకు చెప్పాలి అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే బిజెపి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేరువా రాజు, అశోక్ కుమార్, క్యాం భాస్కర్, వినోద్ కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, అశోక్ భూపాల్ యాదవ్, మనోహర్ గౌడు తదితరులు పాల్గొన్నారు.



## కోయిల్ సాగర్ 2 గేట్లు ఎత్తివేత

**టీ మీడియా అక్టోబర్ 14 దేవరకద్ర :** మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లో కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు భారీ వరద. 2 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల. ఇన్ ఫ్లో :1500 క్యూ సెక్కులు,ఔట్ ఫ్లో :1500 క్యూ సెక్కులు,పూర్తి స్థాయి నీటి సామర్థ్యం : 2.270టి ఎం సి లు, నియోజకవర్గ వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు కోయిల్ సాగర్ నిండింది.

# బంగారం వ్యాపారుల మోసం

- రక్షణ కోసం బీఐఎస్ కేర్ యాప్, వెబ్‌సైట్
- అవగాహన లేకపోవడం వల్ల మోసం



**టి మీడియా, ఆగస్టు 14,విజయవాడ:** బంగారం, బంగారు ఆభరణాల విక్రయాల్లో మోసాలను అరికట్టేందుకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ చర్యలు తీసుకున్నప్పటికీ, కొంతమంది వ్యాపారులు అడ్డదారులు తొక్కుతూనే ఉన్నారు. సొంతంగా హాల్‌మార్క్ ప్రింటింగ్ చేసే యంత్రాలను సమకూర్చుకుని మరీ కొనుగోలుదారులను మోసం చేస్తున్నారు. వీటిని అరికట్టేందుకు శ్రీకాకుళం సంఘటన తర్వాత రాష్ట్రమంతా నగల దుకాణాల్లో విక్రయించే గోల్డ్ జ్యూయలరీపై ఆరు డిజిట్ల ఆల్ఫాన్యూమరిక్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబరు తప్పనిసరి చేస్తూ హెచ్‌యూఐడీ హాల్ మార్కింగ్ డైరెక్టర్ బులియన్ ట్రేడ్? అసోసియేషన్లకు ఇటీవల ఆదేశాలు జారీ చేశారు.

**ఆ మూడు తప్పనిసరి**

బీఐఎస్ నిబంధనల ప్రకారం అన్ని ఆభరణాలపై బీఐఎస్, బంగారం స్వచ్ఛత (కేడీఎం), ఆరు డిజిట్ల హెచ్‌యూఐడీ కోడ్ తప్పనిసరిగా ఉండాలి. విక్రయదారులు విధిగా వీటిని ముద్రించాలి. బంగారం స్వచ్ఛత, హాల్ మార్కింగ్‌పై ఖాతాదారులు ఏవైనా ఫిర్యాదులు చేస్తే పరిష్కరించేందుకు ఈ కోడ్ ఉపయోగపడుతుంది. నగలు ఎక్కడ తయారు చేశారు, హాల్‌మార్క్ ఎక్కడ వేశారు, స్వచ్ఛత వంటి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. ఈ నేపథ్యంలోనే బీఐఎస్ అధికారులు దుకాణాల్లో తరచు తనిఖీ చేయాలి. అమలు చేయని వాటిలో ఆభరణాలు సీజ్ చేయడంతో పాటు వాటి యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. దానితో పాటు అపరాధ రుసుము విధించాలి.

### అవగాహన లేకపోవడం

వినియోగదారుల రక్షణ కోసమే బీఐఎస్ కేర్ యాప్, వెబ్‌సైట్ అందుబాటులో ఉన్నాయి. వాటిపై అవగాహన లేకపోవడం వల్ల ఎవరూ వాటిని ఉపయోగించడం లేదు. బీఐఎస్ యాప్ ఓపెన్ చేసి వెరిఫై హెచ్‌యూఐడీపైన క్లిక్ చేసిన తర్వాత నగలపై ఉన్న హాల్‌మార్క్ ఐడీ నంబరు పొందుపరచాలి. సరైనదే అయితే నగల వ్యాపారి పేరు, రిజిస్ట్రేషన్ నంబరు, హాల్‌మార్క్ వేసిన సెంటర్, గుర్తింపు నంబరు, చిరునామా, ఆభరణాల రకం, బంగారం స్వచ్ఛత, హాల్‌మార్క్ వేసిన తేదీ వంటి వివరాలు కనిపిస్తాయి. కానీ ఇవేమీ కస్టమర్లకు తెలియకపోవడంతో మోసపోతున్నారు.ఇటీవల బీఐఎస్ అధికారులు శ్రీకాకుళంలోని ఓ నగల దుకాణంలో తనిఖీలు నిర్వహించగా హెచ్‌యూఐడీ నంబరు ముద్రణలో కూడా అడ్డదారి తొక్కారు. ఇది గుర్తించిన అధికారులు ఆ నగల దుకాణాన్ని సీలు వేసి దానిలోని నగలు సీజ్ చేశారు.ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు 550 దుకాణాల ద్వారా సాధారణ రోజుల్లో రూ.15 కోట్ల వరకు వ్యాపారం జరిగితే, ఇక సీజన్లో అయితే రెట్టింపు ఉంటుంది. శ్రావణమాసం కావడంతో పెళ్లిళ్లు, శుభకార్యాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు నాణ్యతలోనే కాదు, తూకాల్లోనూ మోసాలకు పాల్పడుతున్నారు.గతంలో తణుకులోని బంగారు దుకాణాల్లో తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో మోసాలకు పాల్పడుతున్న 25 మంది వ్యాపారులను అధికారులు గుర్తించారు.నరసాపురంలో ఓ మహిళ బంగారు ఆభరణాలు కొన్నారు. నగదు అవసరమై రెండు నెలల తర్వాత తనఖా పెట్టేందుకు బ్యాంకుకు వెళ్లింది. ఆమె కొనుగోలు చేసిన దానికంటే బరువు తక్కువగా ఉంది. ఆమె వ్యాపారి వద్దకు వెళ్లగా ఏవో గుర్తులు చూపించారు. ఆమెకు తెలియక మిన్నకుండిపోయారు.

# భయం గుప్పిట్లో భాగ్యనగరం

## -పలు ప్రాంతాలు జలమయం



**టీ మీడియా ,అక్టోబర్ 14, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వర్షాల కురుస్తున్న నేపథ్యంలో భాగ్యనగరం భయంతో వణుకుతోంది. వర్షాల ధాటికి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. జనజీవనం స్తంభించిపోయింది. అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ.. సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఈ మేరకు అధికారులు మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.ఈ నేపథ్యంలో హిమాయత్ సాగర్ 10 గేట్లను అధికారులు తెరిచారు. దీంతో కుల్సుంపురా ప్రాంతంలోని మూసీ నది రోడ్డును వరదనీరు ముంచెత్తింది. వెంటనే అధికారులు రోడ్డును మూసివేసి వాహనాలను దారి మళ్లించారు. అయితే గేట్లు ఓపెన్ చేయడంతో నీటితోపాటు పురుగులు, పాములు సైతం రోడ్లపైకి కొట్టుకువస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హిమాయత్ సాగర్ నుంచి మూసీ నదిలోకి వరద నీరు వదలడంతో పురాణ పుల్ స్మశాన వాటికలోకి నీరు వచ్చి చేరింది. దీంతో అంత్యక్రియలకు విఘాతం చోటుచేసుకుంది.అయితే, తాజాగా మూసీ పరివాహక ప్రాంతాల్లో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు అధికారులు. హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తడంతో ఉగ్రరూపం దాల్చింది మూసి. దీంతో జియాగూడ, పురానా పుల్ రోడ్డు మార్గం పూర్తిగా నీట మునిగింది. చాదర్ ఘాట్, శంకర్ నగర్ బస్తీలలో మూసీ వరదనీరు ఇళ్లలోకి చేరింది. దీంతో అధికారులు అక్కడి ప్రజలను ఇళ్లను ఖాళీ చేయిస్తున్నారు. వారందరినీ పునరావాస కేంద్రాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు.కాగా, బేగంబజార్ మార్కెట్‌లోని సంతోషిమాత దేవాలయం సమీపంలో ఉన్న 100 సంవత్సరాల పురాతన భవనం గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇవాళ ఒక్కసారిగా కూలిపోయింది. ఈ పురాతన భవనంలో గత 20సంవత్సరాలుగా ఎవరూ నివాసం ఉండడం లేదు. ప్రస్తుతం ఖాళీగానే ఉంది. అయితే ప్రమాదం జరిగినప్పుడు పరిసర ప్రాంతాల్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న జీహెచ్ఎంసీ అధికారులు భవన శిథిలాలను తొలగిస్తున్నారు. అదేవిధంగా గోషామాల్ నియోజవర్గంలో పురాతన భవనాల్లో వ్యాపారాలు చేస్తున్న వారిని వెంటనే దుకాణాలను ఖాళీ చేసి వెళ్లాల్సిందిగా అధికారులు విజ్ఞప్తి చేశారు.



### భారత్-అమెరికా

# ట్రేడ్ డీల్ కుదిరే ఛాన్స్

## -25న భారత్‌కు రానున్న అమెరికా బృందం



**టిమీడియా,ఆగష్టు 14,ఢిల్లీ బ్యూరో :** అమెరికా–భారత్? వాణిజ్య ఒప్పందం చివరి దశకు వచ్చింది. ఇరు దేశాల మధ్య ఒప్పందం సెప్టెంబర్?–అక్టోబర్? నాటికి పూర్తవుతుందని వాణిజ్య కార్యదర్శి సునీల్? బర్త్?వల్? తెలిపారు. ఇందుకోసం అమెరికా ముమ్మరంగా చర్చలు చేస్తున్నట్లు చెప్పారు. తదుపరి చర్చల కోసం అమెరికా బృందం ఆగస్టు 25న భారత్?కు వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఐదు సార్లు వాణిజ్య ఒప్పంద చర్చలు జరిగాయి. తాజాగా ఆరో విడత చర్చల కోసం ఆగస్టు చివరి వారంలో అమెరికా బృందం భారత్?కు రానుంది. భారత్?తో వాణిజ్య చర్చలపై అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ కీలక వ్యాఖ్యలు చేసిన తరుణంలో భారత్? ఈ మేరకు స్పందించింది.అంతకుముందు అమెరికాతో వాణిజ్య ఒప్పందంలో భారత్? భారత్? కాస్త మొండిగా వ్యవహరిస్తోందని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ వ్యాఖ్యానించారు. సుంకాలు విధించినప్పటికీ వాణిజ్య చర్చల విషయంలో భారత్ కాస్త కూడా వెనక్కి తగ్గడం లేదని అన్నారు. దీనివల్ల చర్చలు నెమ్మదిగా సాగుతున్నట్లు వెల్లడించారు. స్విట్జర్లాండ్, భారత్? సహా ఇంకా కొన్ని పెద్ద వాణిజ్య ఒప్పందాలు పెండింగ్?లో ఉన్నాయని అన్నారు. అక్టోబర్ నాటికి సుంకాలకు సంబంధించిన చర్చలను ముగించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఇందుకు అనుగుణంగా ట్రంప్ యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

### భారత్?పై 50 శాతం సుంకాలు

రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించినా భారత్ పట్టించుకోలేదు. దీంతో భారత్‌పై 50శాతం సుంకాల భారాన్ని మోపారు. ముందుగా 25శాతం సుంకాలను విధించిన ఆయన, ఆ తర్వాత దానిని మరో 25శాతం పెంచి 50 శాతానికి చేశారు. మొదటి 25శాతం ఇప్పటికే అమల్లోకి రాగా, మిగిలిన 25 శాతం అదనపు సుంకాలు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి.అయితే, ట్రంప్ టారిఫ్‌లకు భారత్ కూడా దీటుగా స్పందించింది. దేశంలోని రైతులు, పాల ఉత్పత్తుల రంగం, మత్స్యకారుల ప్రయోజనాలే తమకు ముఖ్యమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అవసరమైతే ఆ భారాన్ని తామే మోస్తామని భరోసా ఇచ్చారు. టారిఫ్‌ల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ భారత్?తో పూర్తిస్థాయి చర్చల్లో పాల్గొంటామని అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి టామీ పిగోట్ ఇప్పటికే స్పష్టం చేశారు.అమెరికా తాజాగా పెంచిన సుంకాలు అమల్లోకి రాకముందే ఆ దేశంతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి భారత్ చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల కోసం ప్రధాని నరేంద్ర మోదీ త్వరలో అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు అధికార వర్గాలు చెప్పాయి. ఈ క్రమంలోనే అక్కడే వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్‌తో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఫలాలు చివరి గడపకు చేరేదాకా కృషి

## -బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**టీ మీడియా ,అక్టోబర్ 14, హైదరాబాద్:**79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పరాయి పాలన నుండి దాస్య శృంఖలాలను తెంచుకుని, స్వేచ్ఛా వాయువులతో భరతమాత స్వయంపాలన దిశగా అడుగులేసి, నేటికి 79 ఏండ్లు గడిచినాయని ఈ సందర్భంగా కేసీఆర్ పేర్కొన్నారు.త్యాగనిరతితో ఎందరో అమర వీరులు, దేశ భక్తులు చేసిన ఆత్మార్పణలు మహోన్నతమైనవని కేసీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన బలిదానాలు, త్యాగాల చరిత్రను కేసీఆర్ స్మరించుకున్నారు. స్వాతంత్ర్య ఫలాలు చివరి గడపకు చేరే దాకా కృషి కొనసాగాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమరాన్ని నిరాయుధ శాంతియుత పద్ధతిలో నడిపించిన మహాత్మాగాంధీ అహింసా పద్ధతిలో నడిచిన దేశ స్వాతంత్ర్య పోరాట కార్యాచరణ స్ఫూర్తి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో ఇమిడివున్నదని తెలిపారు.జాతి ఆత్మగౌరవం కోసం స్వయంపాలన కోసం చేసిన త్యాగాలు స్వాతంత్ర్యానంతర భారతదేశంలో స్వార్థ రాజకీయాలకోసం దుర్వినియోగం కావడం బాధాకరమని కేసీఆర్ తెలిపారు. స్వతంత్ర్య భారతదేశంలో ప్రత్యేక రాష్ట్రంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం పదేండ్ల అనతికాలంలోనే ఆదర్శంగా నిలవడం గర్వంగా ఉందన్నారు. అమరుల త్యాగాలను గౌరవించి, స్వాతంత్ర్య ఫలాలు చివరి గడపకు చేరి, దేశ సమగ్రాభివృద్ధికి దోహదం చేసిన నాడే దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మరింత ఇనుమడిస్తాయని కేసీఆర్ స్పష్టం చేశారు.